భళా.. నృత్య కళ



తెలుగు జానపదం



మణిపూర్ నృత్యం

శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళా మందిర్‌లో విశాఖకు చెందిన స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన నృత్య సంబరం అలరించింది. కేరళ, ఒడిస్సీ, రాజస్థాన్, తెలుగు జానపదం, శాస్త్రీయ నృత్యాలు, తెలంగాణ జానపదం, మణిపూర్ సాంప్రదాయ నృత్యం, గిరిజన నృత్యం, పంజాబీ ఫోక్ డ్యాన్స్, పశ్చిమ బెంగాల్ జానపదం, నేపాలీ జానపదం, కథక్, కన్నడ జానపదం, అస్సామీ జానపదం, బంగ్లాదేశ్ బహుభాషా జానపద నృత్యాలతో చిన్నారులు అదుర్స్ అనిపించారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి మానస, శివశ్రీ నృత్యనికేతన్ దర్శకుడు డాక్టర్ రఘుపాత్రుని శ్రీకాంత్, అభినయ నృత్య నికేతన్ దర్శకురాలు డాక్టర్ తిమ్మరాజు నిరజ సుబ్రహ్మణ్యంలను అతిథులు సత్కరించారు. కార్యక్రమంలో సంబరం చైర్మన్ అందవరపు కోటేశ్వరరావు, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, శ్రీకాకుళం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వూన్న నాగరాజు, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్.నాగరాజు పట్నాయిక్, రైట్ ఛాయిస్ బ్యూరో చీఫ్ గంట చంద్రశేఖర్, సంఘవి తదితరులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం కల్చరల్




ఆర్.శ్రీకాంత్‌ను సత్కరిస్తున్న దృశ్యం



రాజస్థానీ నృత్యం



కేరళ సంప్రదాయ నృత్యం



ఒడిస్సీ నృత్యం



శాస్త్రీయ నృత్యం



తెలంగాణ జానపదం



తెలుగు జానపదం



ఒడిశా గిరిజన నృత్యం

క్లుప్తంగా

విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలి



అవగాహన కల్పిస్తున్న సైకాలజిస్టు భూపతిరావు

లావేరు: విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సైకాలజిస్టు బొడ్డేపల్లి భూపతిరావు అన్నారు. మండలంలోని బెజ్జిపురం హైస్కూల్‌లో శనివారం ఈద స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తితో ఎలా చదవాలో వివరించారు. పాఠ్యపుస్తకాలతోపాటు ప్రముఖుల జీవిత చరిత్రలు చదవాలన్నారు. సమాజానికి తోడ్పడే వినూత్న ఆవిష్కరణలు చేసి బాధ్యతయుతమైన పౌరులుగా ఎదగాలన్నారు. ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. హెచ్ఎం ఎస్.రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాయవాది రోణంకి మృతికి సంతాపం

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాకు చెందిన విజయవాడ న్యాయస్థానం న్యాయవాది రోణంకి వైకుంఠరావు ఆకస్మిక మృతిపై జిల్లా బార్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు, బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆగూరి ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, ఇతర న్యాయవాదులు శనివారం సంతాపం తెలియజేశారు.

భూ సర్వేతో సమస్యల పరిష్కారం



డ్రోన్ సర్వే ప్రారంభిస్తున్న రెవెన్యూ సిబ్బంది

జి.సిగడాం: భూ సర్వేతో సమస్యలు పరిష్కారవుతాయని భూసర్వే డిప్యూటీ తహసీల్దార్ హనుంతురావు అన్నారు. మండలంలోని పెంట గ్రామంలో శనివారం మీ భూమి... మా హామీ పథకంలో భాగంగా డ్రోన్ ద్వారా సర్వే చేపట్టారు. గ్రామంలో సుమారుగా 18 వందల ఎకరాలను సర్వే చేయాల్సి ఉందన్నారు. సర్వే సిబ్బందికి రైతులు సహకరించాలని కోరారు. సర్పంచ్ పున్నాన అక్కలనాయుడు, ఎంపీటీసీ మక్క శ్రీనివాసరావు, స్థానిక నాయకులు మక్క నారాయణరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతుల పరిశీలన



జే.ఆర్.పురంలో జగనన్న కాలనీలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రమణమూర్తి

రణస్థలం: మండలంలో వల్లభరావుపేట, జే.ఆర్.పురంలోని జగనన్న కాలనీల్లో మౌలిక వసతులను ఎంపీడీఓ ఆర్.వెంకట రమణమూర్తి శనివారం పరిశీలించారు. ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం.. జగనన్న కాలనీల్లో తాగునీరు, విద్యుత్ సదుపాయం, మురుగు కాలువలు వంటి మౌలిక వసతులపై సమగ్ర నివేదిక తయారుచేస్తున్నామన్నారు. జే.ఆర్.పురంలో విద్యుత్ సదుపాయం పూర్తిస్థాయిలో లేదన్నారు. వల్లభరావుపేటలో విద్యుత్, తాగునీరు సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉన్నాయన్నారు. గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించాలి



మాట్లాడుతున్న ముఖ్య ప్రణాళికాధికారి లక్ష్మీప్రసన్న

గార: ప్రతీ శాఖలో ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి వీఎస్ఎస్ లక్ష్మీప్రసన్న అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైద్య శాఖ, గ్రామ సచివాలయం, ఐసీడీఎస్ వంటి పలుశాఖల సిబ్బందికి అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. ప్రతీ శాఖకు వేర్వేరుగా అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించి ఆ మేరకు సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారి అప్పారావు, ఎంపీడీవో సంజీవ రమణ్య, వైద్యాధికారులు పద్మావతి, షాబ్నం, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్‌లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



రణస్థలం: సర్పంచ్ రామిరెడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని కృష్ణాపురం పంచాయతీ సర్పంచ్ కంబపు రామిరెడ్డి తండ్రి అప్పన్న ఇటీవల మృతి చెందారు. గోసాం గ్రామానికి శనివారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ వెళ్లి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు దన్నాన హరి, కాలపురెడ్డి ధనుంజయరెడ్డి, కంబపు లక్ష్మునాయుడు, కంబపు కిరణ్ తదితరులు ఉన్నారు.

వలంటీర్ కుటుంబానికి..

ఎచ్చెర్ల క్యాంపస్: ఎం.ఎస్.పురం పంచాయతీ లింగాలపేట గ్రామానికి చెందిన గ్రామ వలంటీర్ వడియార మాధురీలత తండ్రి శేషయ్య ఇటీవల మృతి చెందారు. ఈ కుటుంబాన్ని శనివారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామర్శించారు. ఎంపీటీసీలు కింతలి ఈశ్వరరావు, కూన ఈశ్వరమ్మ, స్థానిక నాయకుడు కూన అప్పలనాయుడు పాల్గొన్నారు.

అభినందనలు



ఈత పోటీల విజేతలను అభినందిస్తున్న కలెక్టర్ శ్రీకేశ్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఇటీవల విశాఖపట్నంలో జరిగిన నార్తుజోన్ ఈత పోటీల్లో జిల్లా నుంచి విజేతలుగా నిలిచిన వారిని కలెక్టర్ శ్రీకేశ్ బి.లాఠకర్ శనివారం అభినందించారు. అన్సుల్‌రాజ్, ధైర్య, జవహర్ రాజ్, జితేంద్రలు జోన్ స్థాయిలో, దీక్ష బెహరా, బోనీ యశ్వంత్, అవినాష్‌లు రాష్ట్రస్థాయిలో రాణించారు. దీంతో వీరిని అభినందించారు. వీరితో పాటు వారి కోచ్‌లు ఉన్నారు.

రక్తదాత దేవీప్రసాద్‌కు అభినందనలు

నగరానికి చెందిన స్టార్ వాకర్స్ క్లబ్ కోశాధికారి బత్తుల దేవీప్రసాద్ గడిచిన పదేళ్లుగా వరుసగా రక్తదానం చేస్తూ అరుదైన రికార్డ్ నెలకొల్పిన సందర్భంగా కలెక్టర్ శ్రీకేశ్ బి.లాఠకర్ శనివారం ఆయనను అభినందించారు. 50 ఏళ్ల వయస్సులోనూ ప్రతీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడారు. జిల్లాలో రక్త నిల్వల కొరత నివారణకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు పీజీ గుప్తా, గుడ్ల సత్యనారాయణ, సింహాద్రి వేణుగోపాల్, పొట్నూరు నాగేశ్వరరావు, ఎం.మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన నిలయాలు



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో పేపర్లు చదువుతున్న విద్యార్థులు



లావేరు: లావేరు గ్రంథాలయంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్ క్లబ్

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో శనివారం చిల్డ్రన్ క్లబ్ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. గ్రంథాలయంలో ఉన్న సాహిత్య, ఇతిహాస, కథలు, వర్తా పత్రికలు, విజ్ఞాన పత్రికల సమాచారాన్ని లైబ్రేరియన్ మలిపెద్ది చంద్రశేఖర్‌రావు తెలియజేశారు. గ్రంథాలయాన్ని నియోగించుకుని విజ్ఞానాన్ని పొందాలన్నారు. గ్రంథాలయ సహాయకులు బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

లావేరులో..

లావేరు: మండలంలోని లావేరు గ్రామంలో గల శాఖాగ్రంథాలయంలో శనివారం చిల్డ్రన్ క్లబ్‌ను గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు నిర్వహించారు. విద్యార్థుల కోసం ప్రతీ నెల మూడో శనివారం చిల్డ్రన్ క్లబ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలనికి వచ్చి వినియోగించుకోవాలన్నారు. గ్రంథాలయ సహాయకుడు ఎ.గడ్డెయ్య పాల్గొన్నారు.

ఆస్పత్రి ప్రసవాలపై దృష్టి పెట్టండి

నరసన్నపేట: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించినా ప్రసవాలు ఆశించిన రీతిలో జరగడం లేదని జిల్లా అదనపు వైద్యాధికారి ఎస్.అనురాధ అన్నారు. మండలంలోని మాకివలస పీహెచ్‌సీని శనివారం తనిఖీ చేశారు. కుష్టు, క్షయ రోగులకు అందిస్తున్న చికిత్సలపై ఆరా తీశారు. స్టోర్ రూమ్, లేబరేటరీ తదితర రూములను పరిశీలించారు. మాకివలసలో నెలకు ఒకటి చొప్పున కూడా ప్రసవాలు జరగడం లేదన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల ప్రసవాలపై అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యాధికారి శిరీషకు పలు సూచనలు చేశారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రాఫర్ల దినోత్సవం



ఫొటోగ్రఫీ డే నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: లూయిస్ డాగ్ రే జయంతి సందర్భంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు మెట్టనాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి ఒక్కరికీ వృత్తిపై అంకిత భావం అవసరమని సూచించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పక్కి వేణు, చిరు డిజిటల్ అధినేత విస్సు, వీర, రవి, శ్రీను, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సజావుగా వార్డు సభ్యుని ఎన్నిక



క్యూలో ఉన్న ఓటర్లు



మొహరించిన పోలీసులు

ఎచ్చెర్ల క్యాంపస్: డి.మత్స్యలేశం గ్రామంలో నిర్వహించిన వార్డు సభ్యుని ఎన్నిక శనివారం సజావుగా ముగిసింది. జేఆర్‌పురం సీఐ ఆధారం, ఎచ్చెర్ల ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో గణగళ్ల కృష్ణారావుకి 71 ఓట్లు రాగా, మైలపల్లి అప్పలరావుజుకి 60 ఓట్లు వచ్చాయి. మూడు ఓట్లు చెల్లలేదు. 11 ఓట్లతో కృష్ణారావు విజయం సాధించారు.

డిప్యూటీ సీఎంతో మర్యాదపూర్వక భేటీ



డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడును సన్మానిస్తున్న దృశ్యం

గార: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రెవెన్యూ మంత్రి ధర్మాన క్యాంపు కార్యాలయానికి వచ్చిన డిప్యూటీ సీఎంను సన్మానించారు. ఆయనతో పాటు ఏఎంసీ చైర్మన్ మూకాళ్ల తాతబాబు, అంబటి శ్రీనివాసరావు, పీస గోపి తదదితరులు ఉన్నారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరుడు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక గుజరాతిపేటలో ఉత్తరాంధ్ర తిరుమల కొండగా పేరుపొందిన నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనాల కోసం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఆలయ అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేయించి, పూజలు నిర్వహించారు.

చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం

హిరమండలం: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని స్ఫూర్తి టీమ్ మెంబర్లు ఎం.బాబూరావు, ప్రభావతి అన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌లపై అవగాహన కల్పించారు. దిశా చట్టం, యాప్, సైబర్‌క్రైమ్‌లపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఫోన్‌కు దూరంగా ఉండాలన్నారు. ఆడపిల్లలు బయటవారిని నమ్మవద్దన్నారు. బాల్య వివాహాలు, విద్యా చట్టాలపై అవగాన కల్పించారు. హెచ్ఎం టి.కేశవరావు, ఏఎస్సై సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.